# నీతిలేని కథ

## — చందుసోంబాబు

ఈ మధ్య నాకెక్కడ డబ్బు చాలడం లేదు ఇటు పేకాటలో, అటు రేసుల్లోనూ కూడా హేండ్ అస్సలు బాగోలేదు

చేతిలో కౌంట్ అర్ షో పడింది ఆట అయిదు జోకర్లున్నాయి, కార్డ్ వస్తే డీల్ అవ్వాలి కార్డ్ లాగేను.

బాడ్‌లక్. నాక్కావల్సిన కార్డు రాలేదు వచ్చిన ముక్కని వచ్చినట్లు విసిరికొట్టాను. పక్కహేండ్ చిదంబరం షో చేశాడు సింగల్ జోకర్‌తో వాడు షో చేస్తుంటే అయిదు జోకర్లతో నా ఆట కౌంట్ అయింది

నెక్స్ట్‌డే రేసుంది. అంచేత ఆ పూటకి పేకాట మానేయడం శ్రేష్ఠమనిపించింది.

"ఒరే చందూ. పేరున్న రచయితవి ఏ నవలో రాసుకొంటే కాస్త సంపాదించుకోవచ్చు నీకెందుకురా ఈ గాంబ్లింగ్" మజీద్ అన్నాడు.

మజీద్ అన్నమాటల్లో నిజం లేకపోలేదు నాకు చెపుతున్నాడే కానీ వాడు చేస్తున్న నిర్వాక మేమిటి? హెచ్.ఆర్.సి పుణ్యమా అని మాన్ సూన్ రేసెస్ వింటర్ రేసెస్‌తో పాటు మద్రాసు ఊటీ, బెంగళూరు, బొంబాయి సీజన్ల ఇంటర్ వెన్యూ బెట్టింగులు మొదలవడంతో వాడికి అసలు వూపిరి పీల్చుకునే టైమ్‌లేకుండా పోయింది రేసున్నరోజు పేపరు చేత్తో పట్టుకుని తయారవు తాడు.

నిజానికి నాకు రేసులు ఆడే అలవాటువున్నా నేనెవర్నీ ప్రోత్సహించను. అసలు ప్రభుత్వం రేసుల్ని నిషేధిస్తే మంచిదన్న అభిప్రాయం గల వాడిని నేను. ఈ రేసులవల్ల ఎన్ని మధ్య తరగతి కుటుంబాలు నాశనం అవుతున్నదీ నాకు తెలీని విషయం కాదు

చిన్న చిన్న కుటుంబాలు పాడైపోతున్నాయి. ఎందరో ఆడకూతుళ్ళ మంగళ సూత్రాలు కూడా రేసులకి బలైపోతున్నాయని ఓమారు రేసుకోర్సుకి చెందిన ఓ పెద్దాయనతో అంటే —

"రేసులు ఒళ్ళు బలిసిన గొప్పోళ్ళకి గానీ, నీ లాంటిచోటాగాళ్ళకి అసలు ఎవరు రమ్మన్నారు?" అన్నాడు మెత్తటి చెప్పుతో నన్ను కొట్టేశాడా మనిషి,

ఏది ఏమైనా ఈమధ్య నేను ఇబ్బందుల్లో పడ్డ మాట యదార్థం నాకిప్పుడు అర్జంటుగా ఓ రెండు వేలు కావాలి

ఏం చెయ్యాలి? ఎవర్ని అడగాలో తెలీని సంకట పరిస్థితిలో పడిపోయాను. అడపాదడపా నాతోటి రచయిత కిరణ్ దగ్గర తీసుకోడం ఇవ్వడం నాకు అలవాటు. అతనికోసం రెండ్రోజులుగా ప్రయత్నించాను ఆఫీసుకి రావడం లేదట అద్దె గదిలోనూ లేడు. అతను రచయితుల మహాసభలకి వెళ్ళి అక్కడి బీభత్సాన్ని చూసి దడుసుకుని సిక్' అయిపోయాడని, దానితో వూరెళ్ళిపోయాడని మరో మిత్రుడు చెప్పాడు దీనితో నేను పెద్ద చిక్కులో పడిపోయాను

ఈమధ్య మా 'మామ'గారితో ఎవరో అన్నారట.

"అదేమిటండీ. మీ అల్లుడు పెద్ద రచయిత గదా, తోటి రైటర్స్ కార్లు, విమానాలు, స్కూటర్లు మెయిన్‌టెయిన్ చేస్తుంటే మీవాడికి కనీసం మూడు చక్రాల సైకిలు కూడా లేదే?" అని

దానితో ఆయన ఓ మోటార్ సైకిల్ కొని ఇంటిముందు పెట్టి దాన్ని నన్ను మెయిన్‌టెయిన్ చేయమన్నారు

కొత్తమోజుతో అదెక్కి తిరుగుతూంటే ఇటు బంధువులు. అటు ఫ్రెండ్స్‌కూడా "వీడూరికే ఆలోపాలో ఆదినారాయణ" అంటాడేగానీ వీడి దగ్గర బోలెడంత డబ్బుంది ఈ మధ్య మనవాడు రాసిన క్షుద్రనవల బాగానే పే చేసిందట అంటున్నారు దానితో పావలా అప్పు పుట్టకుండా తయారయ్యాను.

ఇది తెలుగుదేశం. నేను తెలుగు రచయితని. తెలుగు నవలకి వెలిచ్చే ధర్మాత్ములెవరూ లేరు. అదీకాకుండా ఈ మధ్య లైబ్రరీలు ఫిక్షన్‌కి చెందిన పుస్తకాలు కొనడానికి వీలుకాకుండా గవర్నమెంట్ ఆర్డరొకటి రావడంతో అసలు పుస్తకం వేసే ప్రచురణకర్తలే కరువయ్యారన్న సంగతి సామాన్యులకి తెలీదు

తెలుగువారి రాష్ట్రంలో తెలుగువారు చదువుకోడానికి లైబ్రరీలలో తెలుగు పుస్తకాలు కొనక పోవడం చాలా దురదృష్టకరమైన విషయం

అయితే ప్రస్తుతం నా సమస్య అదికాదు. నాకు డబ్బు కావాలి అదీ రెండువేలు

మర్నాడు ఆఫీసులో దీని విషయమై ఆలోచనలో పడి సిగరెట్ పైన సిగరెట్ కాలుస్తోన్న సమయంలో రాధ దగ్గర్నుంచి ఫోన్ కాల్ వచ్చింది.

రాధ వర్ధమాన రచయిత్రి ఆవిడకి పెళ్ళికాక ముందునించి నాతో పరిచయం వుంది.

రాధ నా శిష్యురాలు నా సలహాలతో చాలా కథలు రాసింది. ఈ మధ్యనే ఓ నవలకి బహుమతి కూడా వచ్చింది. అదీ నేనిప్పించిందే. ఆవిడ నాతో స్నేహం చేయడం చూసి అనుమానించి వాళ్ళవాళ్ళు వెంటనే పెళ్ళి చేసేశారు దానితో ఆమె రచనా వ్యాసంగానికి అడ్డుగోడలేచింది.

వ్యభిచారం చేసేవాడికి ఆ ఆలోచన కలిగితే ఎంత ప్రమాదమో, రాసేకలాన్ని రాయనీకపోతే అంత ప్రమాదమని నా అభిప్రాయం. అంచేత రాధ పూర్తిగా రాయడం మానుకోలేక పోయింది.

నన్నో తెలిసిన రచయితగా వాళ్ళాయనకి పరిచయం చేసింది. అతను చాలా ఫోజు కొట్టాడు, పేరు బోసుబాబు

తెలుగు సాహిత్యాన్ని గురించి, ఇప్పుడొస్తున్న రచనల గురించి, రచయిత్రుల గురించి, రచయితల గురించీ చాలా విమర్శించాడు అన్గ్ల

వ్యభిచారం చేసేవాడికి ఆ ఆలోచన కలిగితే ఎంత ప్రమాదమో, రాసేకలాన్ని రాయనీకపోతే అంత ప్రమాదమని నా అభిప్రాయం. అంచేత రాధ మానుకోలేక పోయింది. వాళ్ళాయనికి పరిచయం చేసింది నన్ను.



సాహిత్యాన్ని పొగిడాడు నాకు అరికాలిమంట నెత్తికెక్కింది

"బెర్నార్డ్‌షా రాసిన పుస్తకాలు చదివారా?" అని అడిగాడు

లేదన్నాను.

"హార్డీ"

"లేదు"

"స్టాన్లీ గార్డినర్"

"అసలా పేరే వినలేదు" అన్నాను కోపాన్ని అణచుకుంటూ

"హెరాల్డ్ రాబిన్స్" ఆశ్చర్యంగా అడిగాడు

"గొప్పగా రాస్తుందా?" అని అడిగాను ఏడిపించడానికి

"ఓ.. వండర్‌ఫుల్‌గా రాస్తుంది మీరు చదువుతానంటే వీళ్ళందరూ రాసిన పుస్తకాలు ఇస్తాను" అన్నాడు వీడి బొంద ఏడికి తెలిసిందేం హెరాల్డ్ రాబిన్స్‌ని ఆడదాన్ని చేసి పారేస్తున్నాడు

నాకు పళ్ళు మండుతోంది. పిచ్చిముండా కొడుకు. నా గురించి ఏమనుకుంటున్నాడో నేనెన్ని కథలు రాశానో, ఎన్ని నవలలు రాశానో వీడికి తెలీదు నేను ఇంగ్లీష్ బుక్స్ ఎక్కువగా చదువుతానన్న సంగతికూడా వీడికి తెలీదు ఈ మధ్య చాలామంది ఇంగ్లీష్ నవలల్నే తెలుగులో రాసి సొంతం చేసుకుంటున్నారన్న సంగతికూడా వీడికి తెలీదు

నన్ను తినేస్తున్నాడు ఫూల్. వాడు ఇంట్లో వుండగా ఇంకెప్పుడూ ఆ గుమ్మం తొక్క కూడ

దని నిర్ణయించుకున్నాను.

రాధతో నాకు చనువెక్కువ ఆమె నామీద అధికారం వున్నట్టుగా ప్రవర్తిస్తుంది పరాయి ఆడది అందునా మరో పరాయివాడి పెళ్ళాం అయిన రాధ ఇంకో పరాయిమగాడిని అయిన నా మీద అధికారం చెలాయించడం నాకో థ్రిల్‌గా వుంటుంది. సరదాగా వుంటుంది.

రాధ గురించీ, నా గురించీ చిన్న చిన్న కథలు కూడా కొందరు రచయితలు, మరికొందరు మిత్రులు తోచనప్పుడు తోచని కథలుగా చెప్పుకుంటారు అవి కేవలం కథలేగానీ నిజంకాదు రాధతో స్నేహం మాటల వరకే

రాధ ఫోన్ చేసిందనగానే నాకు మెరుపులాటి ఆలోచన కలిగింది

రాధని 'అప్పు అడగొచ్చు కాదనదు. అదీ కాక ఆమెకి బాంక్ బాలన్స్ వుంటుందని నా కిది వరకే తెలుసు

ఉత్సాహంగా "హలో" అన్నాను.

"నువ్వేనా ?" అడిగింది

"నేనే" అన్నాను

"నవల రాయిస్తానని అయిపులేకుండా పోయావు బుద్ధుందా ?" అన్నది

(నాకు బుద్ధుంటే నువ్విలా కట్టుకున్న మొగుడిపైన అధికారం వున్నట్టు నా పైన చలాయిస్తావా)

"రాయిస్తాను ఖచ్చితంగా రాయిస్తాను కానీ ఈ దేవుడు మధ్యలో నన్ను తినేస్తాడు ఆ బోరుని మాత్రం భరించలేను బాబూ" అన్నాను

నా మాటలకి రాధ పకపకమని నవ్వేసింది

"భయంలేదులే ఆయన వారం కితం ఖరగ్‌పూర్ కాంపు కెళ్ళారు ఇంకో వారందాకా రారు ఈ వారం లోపల నువ్వు నవల పూర్తి చేస్తానంటే సెలవు పెడతాను" అంది

"అయితే సరే" అన్నాను

"ఇంకేమిటి ?"

"నువ్వే చెప్పాలి" ఆలోచనగా అన్నాను

"మోటార్ సైకిల్ కొన్నావట నా కింతవరకు చూపించలేదు మవ్వొస్తావని మొన్న ఎదురు చూశాను. బండిమీద సెకండ్ షోకి తీసుకెళతావా అంది

ఆమె మాటలకి అదిరిపోయాను రాధకి పెళ్ళి కాకముందు చెయ్యీ చెయ్యీ పట్టుకుని తిరిగాం. హోటళ్ళకి, సినిమాలకీ వెళ్ళాం ఆమెకి పెళ్ళయ్యాక నన్ను దూరంగానే వుంచింది అలాంటిదీ రోజున కొత్తగా మాట్లాడుతుంటే ఆశ్చర్యపోక తప్పలేదు ఆడవాళ్ళతో మాట్లాడి ఆనందపడటానేతప్ప వాళ్ళ శీలం' జోలికిపోయే అలవాటు నాకులేదు

"నిజంగానా ?" అన్నాను.

"నిజమా నేను రెండుమాటలు మాట్లాడనని నీకు తెలుసుకదూ. నీకు కూడా వంట చేసేస్తాను ఎన్నిగంటల కొస్తావ్ ?" అంది

"ఏడుగంటల కొస్తాను" అన్నాను

"ఓ. కే నేను ఆఫీసునుంచి చిన్న ఫంక్షన్‌కి వెళ్ళి ఏడుగంటలకల్లా వచ్చేస్తాను" అంది

"అలాగే పోతే రాధా, నీతో నాకో చిన్న పనుంది!" అన్నాను

"ఏమిటి ?" అడిగింది.



## లాగ్ ?

దాశరధిగారు ఓ సభలో మాట్లాడుతూ ఇలా అన్నారు.

"ఒక వ్యక్తి తనలోతాను మాట్లాడుకుంటే మోనోలాగ్ అనాలి. ఇద్దరు మగవాళ్ళు మాట్లాడుకుంటే డైలాగ్ అనాలి. ఇదే ఇద్దరు ఆడవాళ్ళు మాట్లాడుకుంటూంటే కేటలాగ్ అనాలి..."

-పి. ప్రభుదాస్ ప్రొన్నూరు

"నాకు అర్జంటుగా డబ్బు కావాలి!"

"ఎంత ?"

"రెండు వేలు"

"రెండు వేలా ? అంత డబ్బు నా దగ్గర ఎక్కడిది ?" అంది రాధ

"నటించకు రాధా ఆఫ్టాల్ రెండు వేలంటే నీకో లెక్కలోంది కాదని నాకు తెలుసు మళ్ళీ ఇచ్చేస్తాన్లే ఎగేసే బాకీకాదు నాది' అన్నాను.

"సరే చూద్దాం ఏడుగంటలకైతే రా' అంది.

మర్నాడు, ఆ తర్వాతరోజు వరసగా రేసులున్నాయి. ఇన్విటేషన్ కప్పు ఈవెంట్లో 'కొలంబియా' కొడుతుందని నాఅభిప్రాయం ఖచ్చితంగా ఆ గుర్రానికి మంచి 'ఆడ్స్' కూడా దొరుకుతాయి. రాధ ఇచ్చే రెండువేలతో పగ పన్నెండు వేలు కొట్టచ్చు నాకున్న అప్పులు తీరిపోతాయి. గుండె నిండా ధైర్యం నిండిపోయింది ఎక్కడలేని ఉత్సాహం నాలో పెరిగిపోయింది.

సరిగ్గా ఏడవుతుండగా రాధ ఇంటికి వెళ్ళాను. మోటర్ సైకిల్ రాధ అద్దె ఇంటిముందు పార్క్ చేసి రాధవుండే పోర్షన్‌వైపు నడిచాను

ఇంటికి తాళం వేసివుంది అంటే రాధ ఇంకా రాలేదు బహుశా దారిలో వుండివుంటుంది మరో పదిపదిహేను నిముషాల్లో రావచ్చు అనుకున్నాను.


బయటికివచ్చి రోడ్డుమీద నిలబడ్డాను బయట చల్లగాలికి నా ఆలోచనలు అందంగా పరుగులు దీస్తున్నాయి

రాధ ఇస్తున్న డిన్నర్.

రాధ నాతో సెకండ్ షోకి రావడం.

రెండు వేల రూపాయల అప్పు...ఆ డబ్బుతో నేను ఆడబోయే గుర్రం... ఈ ఆలోచనల్లోపడి మూడు సిగరెట్లు కాల్చిపడేశాను

జాగ్రత్త -శేఖర్





**పోస్టు గ్రాడ్యుయేట్**

"బియ్యే చదివిన మీ అమ్మాయిని పోస్టు గ్రాడ్యుయేట్ అని చెప్పి నన్ను మోసం చేస్తారా?" కోపంగా అరిచాడు కొత్త అల్లుడు సుందరం.

"మా అమ్మాయి పోస్టల్ ట్యూషన్‌లోనే బియ్యే పాసయిందల్లుడూ...నే చెప్పిందాంట్లో తప్పేవుంది?" అన్నాడు పరంధామయ్య

-కె. ప్రసాద్ (గుంటూరు)

ఇంతిలో నా ఎదురుగా ఓమనిషి వచ్చి నించు న్నాడు

అతన్ని చూసి అదిరిపడ్డాను

అతను...అతను రాధ మొగుడు బోసుబాబు

బోసుబాబును చూడగానే నా కాళ్ళకింద భూమి కదిలినట్టయింది నా పై ప్రాణాలు పైకెగిరిపోయినంత

"ఎంతసేపయింది వచ్చి?" అడుగుతున్నాడు బోసుబాబు

ఖరగ్‌పూర్ వెళ్ళిన మనిషి ఎప్పుడొచ్చాడు? నా మనసంతా గందరగోళంగా తయారైంది

"మీరెప్పుడొచ్చారు ఖరగ్‌పూర్ నించి?" అన్నాను

బోసుబాబు నాకేసి అదోలా చూసేడు.

"నేను ఖరగ్‌పూర్ వెళ్ళానని మీకెవరు చెప్పారు?" అనాడతను

సందగ్ధంలో పడిపోయాను.

రాధ-

బోసుబాబు-

వీళ్ళలో ఒకరు నాతో ప్లే చేస్తున్నారన్నది నిర్వివాదాంశం. తేరుకొని చెప్పాను

"లాస్ట్‌వీక్ రాధగారు ఫోన్‌చేశారు మాటల సందర్భంలో మీరు క్యాంప్ వెళ్ళారని చెప్పారు"

"నేనెవూరు వెళ్ళలేదు ఇక్కడే వున్నాను" అని.

"ఇవేళ మీరొస్తారని రాధకి తెలుసా?" అడిగాడు.

ఒక్క క్షణం ఆలోచించాను. నిజం చెప్పడం మంచిదికాదు అందుకని అబద్ధాన్ని అల్లేసాను

"తెలీదు. చాలా రోజులైంది కదా! మిమ్మిద్దర్నీ చూసి వెళ్ళాలనిపించింది. అందుకే వచ్చాను" అన్నాను.

బోసుబాబు నన్నో దొంగని చూసినట్టు చూశాడు

"నేను క్యాంపులో వున్నాననుకున్నారు కదా! ఇద్దర్నీ చూసి వెళ్ళాలని ఎలా అనుకున్నారు?" అడిగాడు

దొంగని తేలుకుట్టినట్టుగా అనిపించింది.

చూడ్డానికిలా పొట్టిగా, వెర్రిమనిషిలా కనబడతాడు కానీ ఇంటెలిజెంట్ 'సన్నాసే' అనుకున్నాను.

"అఫ్‌కోర్స్ ఏదో సిక్స్త్‌సెన్స్ మిరుంటారని చెప్పింది" అన్నాను ఏడవలేక నవ్వేస్తూ

"అవునవును - ఈమధ్య ఈ సెన్స్‌మీద నవలకూడా రాశారుకదా! అంచేత అలా అనిపించి వుంటుంది మీకు బైదిబై ఇంతకీ పనేవన్నా వుందా?" అడిగాడు

ఎలా చెప్పాను?

(ఒరే గాడిద కొడకా. నీ పెళ్ళాం నాకు బోలెడంత ఆశ పెట్టిందిరా-కొండంత సంబరంతో వచ్చాను. కాని నువ్వడ్డుపడిపోయి నన్ను నిలువునా ఖూనీచేసి పారేశావు)

"ఏంలేదు జస్ట్ కాజువల్ విజిట్" అన్నాను

బోసుబాబు "రైట్" అన్నాడు ఇక వెళ్ళమన్నట్టుగా

నాకు ఒళ్ళు మండిపోయింది

దౌర్భాగ్యుడు శనిలా దాపురించేడు ఓట్టు కంటూ మెయిన్‌రోడ్డుపైకి వచ్చి బస్టాపు పక్కనే బండి పార్క్ చేశాను.

రాధ బస్సులో రావాలి. వచ్చి ఆగుతున్న ప్రతి బస్సునీ జాగ్రత్తగా గమనిస్తున్నాను. గంట గడిచింది కానీ రాధ రాలేదు రాధ ఎందుకిలా చేసిందో అర్థం కాలేదు

రాధకి నేనంటే చాలా ఇష్టం ఆ సంగతి నాకు బాగా తెలుసు నేనందంగా వుంటానంటుంది. నా ముక్కుని కొరికేయాలనుంది, అని ఎన్నో సార్లంది

రాధ నాకిచ్చిన మాట ఎలా తప్పింది?

అప్రయత్నంగా నా కళ్ళు సందు చివర పడినయి బోసుబాబు నన్ను గమనిస్తున్నాడు అక్కడే నిలబడి

ఇక అక్కడ నిలబడ్డం మర్యాద కాదనిపించి బయలుదేరి ఇంటికి వెళ్ళిపోయాను.

ఆ రాత్రంతా నిద్రపట్టలేదు

రాధ ఎందుకలా నాటకం ఆడింది?

ఉదయం బోసుబాబు వెళ్ళిపోగానే వెళ్ళి రాధకి 'లెఫ్ట్‌రైట్' ఇవ్వాలని నిశ్చయించుకొన్నాను.

ఉదయం రాధ ఆఫీసుకి వెళ్ళకముందే నేను వెళ్ళాను.

రాధ ఇంకా తయారవలేదు చాలా డల్‌గా వుంది. ఏడవడం చేతనో లేక తెల్లవార్లు నిద్రలేక


మొగుడే కావాలా ?

మొగుడే కావాలా ?

మొగుడే కావాలా ?

మొగుడే కావాలా?

"శీలాన్ని పోగొట్టుకోక పోయినా ఏ పెళ్ళి కాడుకూ నా కోసం బేవార్సుగా రాడు ఈ వయసులో చదువుకోగలిగితే నా బతుకు నేను బతగ్గలను."

మొగుడే కావాలా?

ఆంధ్రా హెరాల్డ్ రాబిన్స్ సరికొత్త డాషింగ్ సిరియల్

అతి త్వరలో -ఎడిటర్.

పోవడం చేతనో గానీ ఆమె మొఖం బాగా ఉబ్బి వుంది

"రాత్రి వచ్చావటగా!" అడిగింది

"అవును చాలాసేపు చూశాను, నువ్వేరాలేదు కానీ నాకో చిన్న అనుమానం!"

"ఏమిటి?"

"ఆయన లేరని చెప్పావుగా, తనేవూరూ వెళ్లలేదని అతను చెప్పారు" అన్నాను.

"అవన్నీ అసలు తనతో ఎవరు మాట్లాడమన్నారు చీప్‌గా మాట్లాడే వాళ్లంటే ఆయనకి అసహ్యం అందుకే వెళ్ళిపొమ్మన్నారట" అంది.

నేను చిత్రంగా చూశాను.

నిన్నటికి ఈ రోజుకీ ఎంత తేడా?

మొగుణ్ణి సమర్థించడం న్యాయమే, కాదనను కానీ రాధ నన్నో చవకబారు మనిషిగా చిత్రించడం ఆశ్చర్యంగా వుంది భోజనానికి పిలిచి ఇంత అవమాన పరచింది చాలక ఇంకా ఆమె అలా మాట్లాడుతుంటే గొడ్డలితో నా తలపైన కొడుతున్నట్టుగా వుంది

ఆయన ఈరోజు వస్తారనుకున్నాను కానీ నిన్న మధ్యాహ్నమే వచ్చేశారట" అంది. అంత లోనే నాకు ఎక్స్‌ప్లనేషన్ ఇస్తున్న ధోరణిలో

నాలో ఆవేశం పెరిగిపోతోంది. వళ్లు దహించుకొని పోతోంది

"రాధ, నేనెలాటివాడినన్నా కావచ్చు దాని వల్ల నీకొచ్చిన నష్టం అంటూ ఏదీలేదు నువ్వనుకుంటున్నట్టు నేను చీప్ వెధవని కాదు నా ప్రాబ్లమ్ వేరు అంటున్నావు కనక. నీ మనసుకి. నిన్ను ఈ క్షణంలో వదవగలిగేను కనక వెళ్ళిపోతున్నాను గుడ్‌బై' నీకింకెప్పుడూ కనబడను' అన్నాను

రాధ మాట్లాడలేదు అంటే ఆమెకిప్పుడు కావాల్సింది బహుశా అదేనేమో!

నేను బయటికి వచ్చేశాను చిరాగ్గా వుంది చాలా చిరాగ్గా వుంది

స్ట్రీట్ బేరి యమ్ సమీపిస్తుండగా కిరణ్ ఎదురొచ్చాడు. వాడిని చూస్తూనే ఆశ్చర్యపోయాను

నవ్వుతూ అడిగాడు కిరణ్

"రెండు వేలు అప్పు దొరికిందా?"



## తక్కువ

రాజారావు అద్దంముందు నిలబడి తల దువ్వుకుంటూ, టై సరిచేసుకుంటూ తన అందానికి తానే మురిసిపోతున్నాడు

"సుజీ! ఈ ప్రపంచంలో అందమైన మగాళ్ళు ఎంతమంది వుంటారంటావ్?" అడిగాడు భార్యని.

"మీరనుకునే దానికన్నా ఒక్కరు తక్కువ" అంది సుజాత.

-సుత్రిశ్రీ (గిద్దలూరు)

అతని మాటలకి నేను ఆశ్చర్యపోయాను. నేను అప్పు అడిగింది రాధని ఆ విషయం రాధకీ, నాకు మాత్రమే తెలుసు. అలాంటిది కిరణ్‌కి ఎలా తెలిసిందో అర్థం కాలేదు 'సిక్' అయి వూరెళ్ళిపోయాడన్న కిరణ్ నగరంలోనే వున్నాడన్న మాట

"అలా కంగారుపడి చావకు. నాకు రాధ


# రు. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి
# ఏవన్ మిక్సర్-గ్రైండర్ క్విజ్ పోటీ



1వ బహుమతి టి.వి. లేదా రూ. 2,500/- నగదు.

2వ బహుమతి టేప్ రికార్డర్ లేదా రూ. 1000/- నగదు.

3వ బహుమతి 100 ఏవన్ బహు ఉపయోగకారి కిచెన్ మెషిన్‌కు 240/-కి తగ్గింపు రేటుపైన లేదా 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రు. 165/-

ఇది అమ్మకాల ప్రోత్సాహక పథకం. భారత దేశమంతటా మా ఏవన్ మిక్సర్‌ని ప్రజాదరణ పొందేట్టు చేయడమే దీని ధ్యేయం.

ఈ క్రింది మూడు లైనులలో మేము పదకొండు నుంచి 19 వరకు అంకెలను ఎటునుంచి కూడినా మొత్తం పదిహేను వచ్చే విధంగా ఉపయోగించాము.

| | | |
|---|---|---|
| పన్నెండు | పదిహేడు | పదహారు |
| పంధొమ్మిది | పదిహేను | పదకొండు |
| పధ్నాలుగు | పదమూడు | పద్దెనిమిది |

మీరు చేయవలసినది :- అదే విధంగా మీరు పన్నెండు నుంచి ఇరవై వరకు అంకెలను మూడు లైనులలో, ఎటువైపు నుంచి కూడినా పదే పంబై ఎనిమిది వచ్చే విధంగా ఉపయోగించవచ్చును. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.

నిబంధనలు, షరతులు : ఒక కుటుంబం నుంచి కేవలం ఒక ఎంట్రీ మాత్రమే అనుమతిస్తారు. తెల్ల కాగితం మీద లేదా పోస్ట్ కార్డు మీద కూడా వ్రాసి ఎంట్రీ పంపించవచ్చును. ఎన్నిక పొందిన వారికి బహుమతి ఇస్తారు. ఫలితాలు నిర్ణయమైన వెంటనే విజేతలకు తెలియబరుస్తారు. యాజమాన్యం వారి నిర్ణయం తుది నిర్ణయం. మీ ఎంట్రీని 15 రోజుల్లోగా పంపించండి.

మీ చిరునామా ఇంగ్లీషులో లేదా హిందీలో మాత్రమే వ్రాయండి.



**SHAKTI TRADERS** (TL6)
Post Box No. 1296, Delhi-6



## గొడవలు ?

"భార్యా భర్తల మధ్య దాపరికాలుండ కూడదు. నేనేంచేసేదీ ప్రతిరోజూ మా ఆవిడతో చెబుతూంటాను అయినా గొడవలే..." అన్నాడు పరాంకుశం, పరాత్పరరావుతో.

"అదేతప్పు! మా ఆవిడకి నేను జరగని వన్నీ ఊహించి చెపాను! మాకేం గొడవలూ లేవు" అన్నాడు పరాత్పరరావు

-సుశ్రీశ్రీ (నిడుద్రోలు)

చెప్పి-దిలే" అన్నాడు సాధారణ ధోరణిలో కిరణ్

"రాధ నిన్నెప్పుడు కలిసింది?" అడిగాడు

కిరణ్ తమాషాగా నవ్వేడు

"నిన్న సాయంత్రం మా ఫ్రెండ్ ఇంట్లో చిన్న పార్టీ జరిగింది. రాధ అక్కడ కలిసింది. ఈ స్త తవుదేసాను. దానితో నా గదికి వచ్చింది. రాత్రంతా నా గదిలోనే వుంది. ఏదో చిన్న కల్చరల్ ప్రోగ్రాం పెట్టుకున్నాను" చెపుతున్నాడు.

నా కాళ్ల కింద భూమి కిందికి దిగిపోతోంది కిరణ్ పెద్ద వేటగాడని తెలుసు.

కిరణ్ నవ్వుతూ అన్నాడు

"రాధ ఏమందో తెలుసా?"

"ఏమంది?" జీరపోయిన గొంతుతో అడిగాను

"నా గది పక్కనే వెదురుబొంగులున్నాయి ఓ బొంగుని చూపించి-చూడు కిరణ్ ఆ బొంగుని చూస్తే నీకేమనిపిస్తుంది. 'చందు'లా లేదూ!" అంది

నాకు క్షణం నిలబడాలని లేదు

కిరణ్ నా భుజం పైన తట్టాడు.

"చూడూ చందూ, నీకో చిన్న నీతి కథ చెపుతాను విను ఇన్ని కథలు రాస్తావుగానీ నీకు జనరల్ నాలెడ్జి తక్కువ. అందుకే నే చెప్పేది ఒక్కటే. ఆడదాన్ని నమ్మకు. అందునా రచయిత్రులనీ, వాళ్ల నోళ్లనీ అసలే నమ్మకు. వాళ్లతో మనం మాట్లాడేటప్పుడు మధ్యగా కనపించనంత అందమైన తెర అడ్డుగా వుంటుంది.

ఆ తెరని లేపి చూడగలిగితే వాళ్ల అంతరాలు, నీచమైన మనస్సులూ...

నిన్ను అడ్డుపెట్టుకుని నాలుగు రచనలు చేసుకోడానికి చూస్తుంది. చందుడూ అంటే పడిపోమాకు. క్లీన్ బౌల్డ్ అయిపోతావు" కిరణ్ మాటలు వింటున్నాను. నాకు జ్ఞానోదయం అవుతోంది. నేను 'గోవు'లా సాధు జంతువుననీ, గౌతమబుద్ధుడిలా పరమ సాత్వికుడినని తెలుసుకున్నాను

ఆ మర్నాడు మలక్ పేట రేస్ కోర్సులో నేను గెలుస్తుందని ఎన్నో రోజులుగా అనుకొంటున్న 'కొలంబియా' అనే గుర్రం మంచి ఆడ్స్ లో గెలిచింది అప్పుడు నా పెదవులపైన చిన్న దరహాసం వెలిగింది

దురదృష్టం నన్నింకా వెన్నాడుతోంది అయితేనేం. దేవ: జాతి స్త్రీ అంటే ఏమిటో తెలిసింది.

(మాక్స్ గోల్డ్ బెర్గ్ రాసిన 'ది రైటర్' కథ ఆధారంగా) —రచయిత ❋


సుఖ దాంపత్య జీవితమునకు పెండ్లిముందు తర్వాత కలుగు నరముల బలహీనత గుప్తరోగములకు. సుఖ దీర్ఘ చర్మ వ్యాధులకు, సంతానములేని సోదరీమణుల సంతానముకొరకు ఉత్తమ ఆయుర్వేద చికిత్సకై సంప్రదించండి.



ప్రసిద్ధి చెందిన సెక్సు వైద్యులు:

**Dr. BH. M V. S. RAO**
**(Govt. Regd.)**

ప్రతి నెల ఈ క్రింద తేదీలలో క్యాంప్ కలదు

**FOUNDER**

| | | |
|---|---|---|
| 3. 4 తేదీలు | తిరుపతి | హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ వద్ద |
| 5. 6 తేదీలు | నెల్లూరు | హోటల్ అజంతా, ట్రంక్ రోడ్ |
| 7 తేదీ | ఒంగోలు | హోటల్ అభిలాష్, జి టి రోడ్ |
| 8. 9 తేదీలు | కాకినాడ | ద్వారకా లంచ్ హోమ్, మెయిన్ రోడ్ |
| 10. 11 తేదీలు | వైజాగ్ | హోటల్ డిలైట్, డాబా గార్డెన్స్ |

**ఆశా క్లినిక్** (మేడపైన)
విజయా టాకీస్ వద్ద, విజయవాడ-2

**FOUNDER: LATE DR. BH.HANUMANTHA RAO**

## తెల్లమచ్చలు

కొత్త పరిశోధన! తెల్లమచ్చలు, ఇతర చర్మవ్యాధులు వున్నవాళ్ళు బాధపడనవసరం లేదు. అట్టివాటి వివరాలు ఇంగ్లీషులో తెలిపి రెండు చిన్నసీసాల మందు ఉచితంగా పొందండి. మా మందు వాడడం మీరు ప్రారంభించగానే మీ తెల్లమచ్చలు మాయమవడం ప్రారంభమగును చాలామంది ఈ విధమైన నివారణ పొందారు. మీరు ప్రయత్నించి లాభం పొందండి. అర్హతలు, అనుభవం వున్న వైద్యునిద్వారా చికిత్స పొందండి

## తెల్లవెంట్రుకలు

హేర్ డైతో కాదు. మా ఆయుర్వేద నూనెతో చిన్న వయస్సులో వెంట్రుకలు తెల్లపడడం ఆటంకపర్చవచ్చును. మొదలునుండే నల్లజుట్టు రావడం మొదలై, జుట్టుని తెల్లపడనీయకుండా కాపాడును. ఈ నూనె కళ్ళకి, మెదడునకు లాభదాయకమైనది. వేలమంది లాభం పొందారు. ఈ చికిత్సద్వారా మీకు ఫలితం దక్కనిచో మీ డబ్బు వాపస్ ఇవ్వబడును. ఒకసారి ప్రయత్నించండి. ఒక చిన్నసీసా వెల రూ॥ 14/- మూడు సీసాల వెల రూ॥ 42/- మూడు సీసాలకి ఒకేసారి ఆర్డర్ యిస్తే ఒకసీసా ఉచితం.

**Hind Ayurved Bhavan (B.H. 2)**
**P.O. Kartl Sarai (GAYA) India.**